# గ్రామసభ ముసాయిదా తీర్మానము

## వెలుతురుచేను గ్రామ పంచాయతీ, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా

చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు వెస్ట్ రేంజి పరిధిలోని కంపార్టుమెంట్ నెం.205 రాగిమానుపెంట ఆర్.యఫ్ నందు 4.900 హెక్టార్లు విస్తీర్ణము గ్రానైట్ క్వారీ నిమిత్తమై M/s ప్రతిమ గ్రానైట్స్, మారుతి నగర్, కడప, YSR కడప జిల్లా వారికి తేది: 31·07·2018 న ఆమోదము గురించి సభలో తీర్మానము ప్రవేశపెట్టుట జరిగినది.

<u>సదరు తీర్మానంపై సభ్యులందరితోను చర్చలు జరిగినవి.</u>

1) M/s ప్రతిమ గ్రానైట్స్, కడప వారు క్వారీ కోసం దరఖాస్తు చేసుకొన్న 4.900 హెక్టార్లు విస్తీర్ణం రాగిమానుపెంట రిజర్వు ఫారెస్టులో ఉన్నది. సదరు విస్తీర్ణం దాని అభివృద్ధి లేదా సంరక్షణ మరియు వ్యాపార రీత్యా సంరక్షణ పరిధిలోనికి రాదు.
2) షెడ్యూలు కులముల మరియు తెగల వారికి వ్యవసాయ భూములు కేటాయింపునకు గ్రామ నివాస యోగ్యము కల్పించుటకు గాని పనికిరాదు. సదరు ఏరియాలో అటువంటి ప్రతిపాదనలు ఏమి ఈ గ్రామ పరిధిలో లేవు.
3) సదరు భూమి ఏ విధమైన నిమ్న జాతులు మరియు యితర అధీనములో గాని ఆక్రమణలో గాని లేదు.
4) సదరు M/s ప్రతిమ గ్రానైట్స్, కడప, కడప మండలం యాజమాన్యము సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించడమైనది.
5) అటవీ హక్కుల చట్టం పరిగనలోకి తీసుకొని పై విషయములను సభలో కూలంకషంగా చర్చించి, M/s ప్రతిమ గ్రానైట్స్, కడప, కడప మండలం వారికి రాగిమానుపెంట రిజర్వ్ ఫారెస్టు కంపార్టు మెంటు నెం.205 లో 4.900 హెక్టార్లు విస్తీర్ణం భూమిని గ్రానైట్స్ క్వారీ కొరకు కేటాయించుటలో ఏవిధమైన అభ్యంతరములు మరియు ఆక్షేపణలు లేదని తీర్మానించడమైనది. ఈ తీర్మాన సభ సమయమునందు గ్రామంలోని 55 శాతం మంది గ్రామస్తులు హాజరై తీర్మానమునకు వారి అంగీకారం తెలియపరచినారు.
6) ఈ అటవి ప్రాంతమునకు సంబందించి ఏవిద్మమైన వనసంరక్షణ సమితీ (VSS)లు లేదు.

D. [signature]

SARPANCH
Veluthuruchenu Grama Panchayat
Bangarupalyam (M), Chittoor (Dt.) A.P.